# గోగులు పూచే గోగులు కాచే ఓ లచ్చ గుమ్మాడి..

**చిత్రం: ముత్యాల ముగ్గు (1975)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: ఆరుద్ర**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

గోగులు పూచే గోగులు కాచే ఓ లచ్చ గుమ్మాడి..
గోగులు దులిపే వారెవరమ్మా ఓ లచ్చ గుమ్మాడి..

గోగులు పూచే గోగులు కాచే ఓ లచ్చ గుమ్మాడి..
గోగులు దులిపే వారెవరమ్మా ఓ లచ్చ గుమ్మాడి..

ఓ లచ్చ గుమ్మాడీ.. ఓ లచ్చ గుమ్మాడి..

**చరణం 1:**

పొద్దు పొడిచె పొద్దు పొడిచె ఓ లచ్చ గుమ్మాడి..
పుత్తడి వెలుగులు కొత్తగ మెరిసే ఓ లచ్చ గుమ్మాడి

పొద్దు పొడిచె పొద్దు పొడిచె ఓ లచ్చ గుమ్మాడి..
పుత్తడి వెలుగులు కొత్తగ మెరిసే ఓ లచ్చ గుమ్మాడి

పొద్దు కాదది, నీ ముద్దు మోమున, దిద్దిన కుంకుమ తిలకమే సుమా..

పొద్దు కాదది, నీ ముద్దు మోమున, దిద్దిన కుంకుమ తిలకమే సుమా..

వెలుగులు కావవి నీ పాదాలకు, అలదిన పారాణి.. జిలుగులే సుమా!!

**చరణం 2:**

ముంగిట వేసిన ముగ్గులు చూడు ఓ లచ్చ గుమ్మాడి..

ముత్యాల ముగ్గులు చూడు ఓ లచ్చ గుమ్మాడి..

ముంగిట వేసిన ముగ్గులు చూడు ఓ లచ్చ గుమ్మాడి..

ముత్యాల ముగ్గులు చూడు ఓ లచ్చ గుమ్మాడి..

ముంగిలి కాదది, నీ అడుగులలో, పొంగిన పాల కడలియే సుమా..

ముంగిలి కాదది, నీ అడుగులలో, పొంగిన పాల కడలియే సుమా..

ముగ్గులు కావవి నా అంతరంగాన పూచిన రంగవల్లులే సుమా!!

**చరణం 3:**

మల్లెలు పూచే మల్లెలు పూచే ఓ లచ్చ గుమ్మాడి..

వెన్నెల కాచే వెన్నెల కాచే ఓ లచ్చ గుమ్మాడి..

మల్లెలు పూచే మల్లెలు పూచే ఓ లచ్చ గుమ్మాడి..

వెన్నెల కాచే వెన్నెల కాచే ఓ లచ్చ గుమ్మాడి..

మల్లెలు కావవి, నా మహలక్ష్మి విరజల్లిన సిరినవ్వులే సుమా..

మల్లెలు కావవి, నా మహలక్ష్మి విరజల్లిన సిరినవ్వులే సుమా..

వెన్నెల కాదది వేళ తెలిసి, ఆ జాబిలి వేసిన.. పానుపే సుమా!!